క్లుప్తంగా

మున్సిపల్ కమిషర్‌కు వినతి

నల్లగొండ టౌన్ : నల్లగొండ పట్టణ శివారు, విలీన గ్రామాల్లో లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. టీఎఫ్ఐడీసీ పథకం ద్వారా మంజూరైన రూ.55 కోట్లలో మొదటి ప్రాధాన్యత లింకు రోడ్ల నిర్మాణానికి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సయ్యద్ హాషం, ఎండీ. సలీం, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నర్సింహ, దండెంపల్లి సరోజ, మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు ఇవ్వాలని..

నల్లగొండ రూరల్ : ఆశాలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయూ నల్లగొండ మండల కన్వీనర్ పోలె సత్యనారాయణ గురువారం రాములబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజేష్‌కు ఆశాలతో కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చినవారిలో భారతి, సైదమ్మ, గీత, వెంకటమ్మ, సుష్మ, పెంటమ్మ, రేణుక తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని ఆరో వార్డు పరిధిలో అన్ని కాలనీల్లో దశలవారీగా సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్థానిక కౌన్సిలర్ కర్నాటి కరుణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని 6వ వార్డు శాంతినగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బాలాజీ ఫంక్షన్ హాల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు వరద కాల్వ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.

సభ్యత్వం అందజేత

నల్లగొండ టౌన్ : దేశంలో యువతీయువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. గురువారం పానగల్‌లో డీవైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల నరేష్, సోను, శ్రీకాంత్, అంజి, శివ, రవి, కార్తిక్, పవన్ పాల్గొన్నారు.

చెత్త బుట్టల పంపిణీ

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం(ఒకటో వార్డు)లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా వార్డు ప్రజలకు తడి-పొడి చెత్త బుట్టలను గురువారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు వార్డు ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, లింగస్వామి పాల్గొన్నారు.

నేటి నుంచి మహనీయుల జయంతి ఉత్సవాలు

నల్లగొండ టూటౌన్: ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 30 వరకు మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీను తెలిపారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వై. వెంకన్న, పి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌లో సీటు సాధించిన విద్యార్థి

మునుగోడు: మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన మందుల బీరప్ప-జ్యోతి దంపతులు కుమారుడు మందుల అభినవ్ సైనిక్ స్కూల్‌లో ప్రవేశానికి పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాడు. రాష్ట్రంలో 100 మంది సైనిక్ స్కూల్‌లో చేరేందుకు అర్హత పొందగా అందులో అభినవ్ ఒకడు. అతడికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం కోరకొండ పాఠశాలలో సీటు దక్కింది.

16న సర్వసభ్య సమావేశం

కేతేపల్లి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్ అధ్యక్షతన 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు కేతేపల్లి ఎంపీడీఓ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్న సమావేశానికి ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

గట్టుప్పల్ ఎస్ఐగా వెంకట్‌రెడ్డి



గట్టుప్పల్(చండూరు) : గట్టుప్పల్ ఎస్ఐగా గుత్తా వెంకట్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రవీణ్ నల్లగొండ సీసీఎస్‌కు బదిలీ కాగా, సీసీఎస్ నుంచి వెంకట్‌రెడ్డి గట్టుప్పల్‌కు వచ్చారు.

పోస్టర్ విడుదల

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని రాములబండలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ దోమలపల్లి విజయ్‌కుమార్ కోరారు. గురువారం బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆలయంలో ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ నెల 14 నుంచి 24 వరకు నిర్వహించే ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. 18న ధ్వజారోహణం, బేరిపూజ, దేవతాహ్వానం, కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో చినజీయర్ స్వామి, 22న నిర్వహించే రథోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో శంకర్, రాములు, సైదులు, అంజయ్య పాల్గొన్నారు.

చేపల మార్కెట్‌కు మోక్షం కలిగేనా !

- స్థలం కేటాయించకపోవడంతో వెనక్కి వెళ్లిన నిధులు
- రోడ్ల వెంటే చేపలు విక్రయిస్తున్న మత్స్యకారులు
- ముందుకు సాగని సమీకృత మార్కెట్ పనులు



నకిరేకల్‌లోని మూసీ రోడ్డులో రోడ్డుపైనే చేపలు విక్రయిస్తున్న మత్స్యకారులు

నకిరేకల్: మత్స్యకారులు చేపలు విక్రయించేందుకు ప్రత్యేకంగా మార్కెట్ లేకపోవడంతో నకిరేకల్ మున్సిపాలిటీ కేంద్రంలో మత్స్యకారులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం నకిరేకల్‌లో చేపల మార్కెట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినప్పటికీ అప్పట్లో అధికారులు సకాలంలో స్థలం గుర్తించకపోవడంతో మంజూరైన నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. తాజాగా మున్సిపాలిటీలోని మూసీ రోడ్డులో రూ.6.30 కోట్ల నిధులతో సమీకృత మార్కెట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినప్పటికీ నిధులు విడుదల కాక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారింది. సుమారు 40 వేల పైచిలుకు జనాభా కలిగిన నకిరేకల్ పట్టణంలో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వివిధ అవసరాలకు నిమిత్తం నిత్యం అనేకమంది వస్తుంటారు. అయితే కూరగాయల వ్యాపారంతోపాటు, మాసం, చేపల విక్రయాలు కూడా రోడ్ల మీదనే సాగుతున్నాయి. దీంతో విక్రయదారులకు, కొనుగోలుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

నకిరేకల్ కేంద్రంగా చేపల విక్రయాలు

నకిరేకల్‌కు 12 కి.మీ దూరంలో ఉన్న మూసీ ప్రాజెక్టు రిజర్వాయర్‌లో నిత్యం మత్స్యకారులు చేపల వేట సాగిస్తుంటారు. మూసీ కాల్వల పరిధిలోని చెరువులు, కుంటల్లో చేప పిల్లలను పెంచుతుంటారు. మూసీ జలాశయంతోపాటు నకిరేకల్, శాలిగౌరారం, కట్టంగూర్, కేతేపల్లి మండలాల్లోని చెరువులు, కుంటల్లో చేపల వేటను సాగించి మత్స్యకారులు నకిరేకల్ కేంద్రంగా విక్రయాలు చేస్తుంటారు. నకిరేకల్‌లో సీజన్‌లో నిత్యం టన్నుకు పైగా చేపలను మత్స్యకారులు విక్రయిస్తుంటారు. పండుగల సమయాల్లో రెండు టన్నులకుపైగా చేపలు ఇక్కడికి వస్తుంటాయి. నకిరేకల్ ప్రాంతంలో 10వేల మందికి పైగా మత్స్యకారుల కుటుంబాలు చేపల వేట, విక్రయాలపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇక్కడ ఏడాది పొడవునా చేపల విక్రయాలు కొనసాగుతుంటాయి. నకిరేకల్‌లో శాశ్వత చేపల మార్కెట్ లేకపోవడంతో మూసీ రోడ్డులో తాత్కాలికంగా చేపల విక్రయాలు, శుభ్రంచేయడం వంటి పనులు చేస్తున్నారు. ఇక్కడ కనీస వసతులు లేకపోవడంతో క్రయవిక్రయదారులు నానా అవస్థలు పడుతున్నారు.

మంజూరైన నిధులు వెనక్కి..

నకిరేకల్‌లో చేపల విక్రయాలు అధికంగా సాగుతుంటాయి. దీంతో నకిరేకల్‌కు చేపల మార్కెట్ మంజూరు చేస్తున్నట్లు 2017 మార్చిలో అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. మత్స్యశాఖ నుంచి రూ.10లక్షల నిధులు మంజూరు చేసింది. అయితే అధికారులు స్థలాన్ని కేటాయించకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లిపోయాయి.

నత్తనడకన సమీకృత మార్కెట్ పనులు

నకిరేకల్ పట్టణంలో సమీకృత మార్కెట్ నిర్మాణం కోసం 2021 జూన్ 15వ తేదీన గత పాలకులు శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. పనులు ప్రారంభించి రెండున్నరేళ్లు కావొస్తున్న పనుల్లో పురోగతి కనిపించడం లేదు. సమీకృత మార్కెట్ త్వరగా పూర్తిచేసి అందులో మత్స్యకారులకు స్థలం కేటాయించాలని చేపల విక్రయదారులు కోరుతున్నారు.

మార్కెట్‌ను అందుబాటులోకి తేవాలి



44 ఏళ్లుగా చేపల వ్యాపారం మీదనే ఆధారపడి జీవిస్తున్నా. మూసీ రోడ్డులో ప్రస్తుతం చేపల మార్కెట్‌లోనే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాం. కొత్తగా సమీకృత మార్కెట్ నిర్మిస్తున్నారు. మార్కెట్ పనులు ప్రారంభించి రెండేళ్లు దాటింది. త్వరగా మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేసి మార్కెట్‌ను అందుబాటులోకి తేవాలి.

–గోగికారి పూర్ణ, చేపల వ్యాపారి, నకిరేకల్

కేంద్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే

- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



మునుగోడు: సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

మునుగోడు: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అధికంగా గెలుపొంది కేంద్రంలో తిరిగి బీజేపీ ప్రభుత్వం రానున్నదని మాజీ ఎంపీ, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం మునుగోడులోని నిర్వహించిన బీజేపీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేళ్లగా ప్రధాని మోదీ దేశంలో పేదరిక నిర్మూలనకు అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. అందుకే తిరిగి మోదీ పాలనను దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. తాను 2019 వరకు ఎంపీగా కొనసాగిన సమయంలో బీబీనగర్‌లో ఎయిమ్స్ ఆస్పత్రి, హైదరాబాద్‌లో పాస్‌పోర్టు కేంద్రం, చౌటుప్పల్ దండుమల్కాపురం వద్ద ఐటీ పార్క్, తుంగతుర్తిలో హ్యాండ్‌లూమ్ పార్క్ మంజూరు చేయించానన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరి వీరారెడ్డి, ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ బొడ్డు శ్రావణినాగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, పిట్ట శ్రీను, మాదగోని నరేందర్ గౌడ్, జక్కలి రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గెలిపించాలి

గట్టుప్పల్(చండూరు): భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీని గెలిపించి ప్రధాని మోదీకి బహుమతిగా ఇద్దామని బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, దోనూరి వీరారెడ్డి, కర్నాటి ధనంజయ్య, దాసరి మల్లేశం, దూడల భిక్షం, సత్తయ్య, చిలువేరు దుర్గయ్య, కంపె దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి

మర్రిగూడ: మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర నర్సయ్యగౌడ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రధాని మోదీ, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బూర నర్సయ్యగౌడ్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం, దోనూరి వీరారెడ్డి, ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాజేందర్‌నాయక్, పంగా యాదయ్య, పెద్దులు, అశోక్‌రెడ్డి, లాలునాయక్, శోభన్, రాజు పాల్గొన్నారు.

ధరణి స్పెషల్ డ్రైవ్ పొడిగింపు

నల్లగొండ రూరల్ : భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు గ్రామాల్లో నిర్వహిస్తున్న ధరణి స్పెషల్ డ్రైవ్ గడువు ప్రభుత్వం పొడిగించింది. 14న పానగల్, అన్నెపర్తి, 15 న నర్సింగ్‌బట్ల, గొల్లగూడెం, నల్లగొండ, 16న దోమలపల్లి, చర్లపల్లి, దోనకల్, మర్రిగూడెం, దోమపల్లి, 17న కె కొండారం, కంచనపల్లి, కొత్తపల్లి, అప్పాజిపేట, సూరారం గ్రామాల్లో ధరణి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తారు. అధికారులు ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించనున్నారు.

చిట్యాలలో..

చిట్యాల: ధరణిలోని పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం కోసమే కాకుండా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జిల్లా అధికారులు పొడిగించారు. చిట్యాల మండలంలో ఈ నెల 15వ తేదీన గుండ్రాంపల్లి, ఉరుమడ్ల, పేరేపల్లి గ్రామాల్లో, 16వ తేదీన పెద్దకాపర్తి, నేరడ, సుంకెనెపల్లి గ్రామాల్లో, 17వ తేదీన పిట్టంపల్లి, తాళ్ళవెల్లెంల, సుంకెనెపల్లి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించనున్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి: ధరణి వెబ్‌సైట్‌లో భూ సమస్యల పరిష్కారానికి మండలంలో ఈ నెల 15, 16, 17తేదీల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దారు, డీటీ, ఆర్ఐల నేతృత్వంలో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో అధికారుల బృందం పర్యటించి రైతులు గతంలో ఆన్‌లైన్‌లో చేసుకున్న ఫిర్యాదులను పరిశీలిస్తారని అన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య ఉన్న భూములను సర్వే చేసి నివేదికను జిల్లా అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా



శ్రీకనకదుర్గ ఆలయ నూతన పాలకవర్గ సభ్యులతో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల పట్టణంలో గురువారం జరిగిన శ్రీ కనకదుర్గ ఆలయ నూతన పాలక మండలి పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆలయ చైర్మన్‌గా మారగోని ఆంజనేయులు గౌడ్, డైరెక్టర్లుగా బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు, వనమా నిఖిల్‌కుమార్‌లతో దేవాదాయ, ధర్మదాయ శాఖ అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, నర్రా మోహన్‌రెడ్డి, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెముడాల మధు, బొబ్బల రాంరెడ్డి, ఎర్పుల పరమేష్, దేశపాక రాజేష్, గోలి గణేశ్, మోహన్, కోసనపు అశోక్, చొల్లేటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర చట్టం చేయాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం తీసుకువచ్చి పార్లమెంట్‌లో ఆమోదించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు స్థానిక సుభాష్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలని, ఢిల్లీలో ధర్నాలు చేస్తున్న రైతులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండా శ్రీశైలం, ఎండీ. సలీం, దండెంపల్లి సత్తయ్య, కుంభం కృష్ణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, మన్నెం భిక్షం, మధుసూదన్‌రెడ్డి, బొల్లు రవీందర్, పోలె సత్యనారాయణ, నర్సింహ, రాములు, రవీందర్ రెడ్డి, వెంకన్న , జానయ్య, జాన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం



నల్లగొండ : పాలాభిషేకం చేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు



మర్రిగూడ: పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

నల్లగొండ : పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి గంజి యాదగిరి, రాపోలు సతీష్ కుమార్, రాపోలు శరభయ్య, రాపోలు మారెమ్మ, మిర్యాల స్వామి, రాపోలు దత్త గణేష్, జెల్ల భిక్షం, ముశం శేఖర్, గంజి నాగరాజుపాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో..

నకిరేకల్ : పద్మశాలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ నకిరేకల్‌లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో చిలుకూరు లక్ష్మీనర్సయ్య, గంజి యల్లయ్య, చిలుకూరి సుధాకర్, చిట్టిప్రోలు యాదగిరి, సత్తయ్య, గోలి పద్మ, గుర్రం అంతయ్య, వనం నరేందర్, పెండెం భద్రయ్య పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

మర్రిగూడ: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంపై హర్షం వ్యక్తంచేస్తూ ఆర్యవైశ్య సంఘం నాయకులు గురువారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మిరియాల రఘురాములు, ఊరు భూపతయ్య, మంచుకొండ రాంబాబు, ఊరె శేఖర్, చంద మురళి, మంచుకొండ రాము, దుగ్గి శ్రీను, అర్థం చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

కేతేపల్లి: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆర్యవైశ్య సంఘం జిల్లా అడ్వైజరీ కమిటీ సభ్యుడు చందా రామ్మూర్తి ధన్యవాదాలు తెలిపారు. గురువారం ఆయన కేతేపల్లిలో విలేకరులతో మాట్లాడారు.

వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి



విచారణ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ

శాలిగౌరారం: వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఈ నెల 3న జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమానికి ఎంపీపీ గంట లక్ష్మమ్మను మండల వైద్యాధికారి ఆహ్వానించకపోవడంతో ఎంపీపీ ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ నెల 4న 'సాక్షి' దినపత్రికలో 'మండల వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి'అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. ఘటనపై సమగ్ర విచారణ జరుపేందుకు ఉన్నతాధికారులు డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డిని ఆదేశించారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో విచారణ చేపట్టారు. మండల వైద్యాధికారి సూర్యశిల్పతోపాటూ సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బందిని విచారించారు. అదేవిధంగా సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

'భగీరథ' పైపులైన్‌కు రిపేర్



రిపేరు చేస్తున్న సిబ్బంది

శాలిగౌరారం: మండల కేంద్రంలోని బస్టాప్ సమీపంలో మిషన్ భగీరథ ప్రధాన పైపులైన్ గేట్‌వాల్వ్‌ను సంబంధిత అధికారులు గురువారం రిపేరు చేసి తాగునీటి లీకేజీని అరికట్టారు. ఎయిర్‌వాల్వ్ లీకేజీతో తాగునీరు వృథా అవుతుండడంతో బుధవారం 'సాక్షి'దినపత్రికలో 'ఫౌంటేన్ కాదు.. మిషన్ భగీరథ గేట్‌వాల్వ్'అనే శీర్షికన ప్రచురితమైన ఫొటో కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

శాలిగౌరారం: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. మండలంలోని ఇటుకులపహాడ్ అంగన్‌వాడీ కేంద్రం-1లో గురువారం పోషణ పక్వాడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని పౌష్టికాహారంపై గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని ప్రతీ తల్లి తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామం, చిట్యాల మున్సిపాలిటీలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది ర్యాలీలు నిర్వహించారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు, యువతులకు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు ఎస్.అపర్ణ, డి.అరుణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి, పుష్పవతి, వీరమ్మ, సుజాత, కవిత, గీత పాల్గొన్నారు.

గర్భిణులు బలమైన ఆహారం తీసుకోవాలి

గట్టుప్పల్(చండూరు) : గర్భిణులు, బాలింతలు బలమైన పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివేషా అన్నారు. గట్టుప్పల్ మండల కేంద్రం, చండూరు మండలం బోడంగిపర్తి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత



చిట్యాల: వెలిమినేడులో పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న ఎంపీటీసీ స్వరూప

చిట్యాల: వెలిమినేడు గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు నాతి కిరణ్‌కుమార్‌గౌడ్ సమకూర్చిన పరీక్ష ప్యాడ్లు, పెన్నులను గురువారం ఆ గ్రామ ఎంపీటీసీ దేశబోయిన స్వరూపనర్సింహ అందజేశారు. అదేవిధంగా మండలంలోని వనిపాకల గ్రామంలో ఆ గ్రామానికి చెందిన పీకే మధుకుమార్ జ్ఞాపకార్థం ఆ పాఠశాల 2015-16 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్ఎం నర్సింహారెడ్డి, గోలి సాయికిరణ్, అర్రూరి పవన్, కురాకుల బాలు, బర్రె మధు, మేడి రాకేష్, పీక సాయి, గణేశ్‌వర్ధన్, సురేష్, శివ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు నార్కట్‌పల్లి ఎస్ఐ అంతిరెడ్డి చేతులమీదుగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, వ్యాయమ ఉపాధ్యాయుడు చింతకాయల పుల్లయ్య, ప్రధానోపాధ్యాయురాలు సృజనాకుమారి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

• ముగిసిన పరీక్షలు



ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష రాసి బస్సులో వెళ్తున్న విద్యార్థినులు



ద్వితీయ సంవత్సరం చివరి పరీక్ష రాసి సంతోషంగా బయటకు వస్తున్న విద్యార్థులు

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

మర్రిగూడ: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పానుగోటి అంజన్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీభవానిరామలింగేశ్వరస్వామి ఆలయ ముఖ ద్వారం ఏర్పాటుకు కుటుంబ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాగా ఇటీవల ప్రధాన ముఖ ద్వార ఏర్పాటుకు రూ.2లక్షల విలువగల చెక్కును ఆలయ పూజారి లోక వెంకటశర్మకు అంజన్‌రావు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, పానుగోటి విజయరామారావు, మిర్యాల రఘురాములు, చెరుకు శ్రీరాములు, రాపోలు యాదగిరి, పంతంగి శ్రీనివాస్, రఘు, సుధాకర్, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కారల్ మార్క్స్‌కు నివాళి

నకిరేకల్ : సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్‌లో కారల్ మార్క్స్ వర్ధంతిని నిర్వహించారు. కారల్ మార్క్స్ చిత్రపటానికి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవి, తుమ్మల వీరారెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిట్ట నగేష్, బొజ్జ చిన వెంకులు, కందాల ప్రమీల, వంటిపాక వెంకటేశ్వర్లు, శశికళ, లక్ష్మీ, స్వరుప, మర్రి వెంకటయ్య, వంటిపాక కృష్ణ పాల్గొన్నారు.

విప్లవ ఉద్యమాలకు మార్గదర్శకుడు లెనిన్

మర్రిగూడ: ప్రపంచ విప్లవ ఉద్యమాలకు రష్యా విప్లవ నేత లెనిన్ మార్గదర్శకుడని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం, చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శులు ఏర్పుల యాదయ్య, మిర్యాల భగత్, మోగుదాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా నవరాత్రి ఉత్సవాలు

శాలిగౌరారం: వల్లాల గ్రామంలో గల శ్రీపార్వతి శంభులింగేశ్వరస్వామి ఆలయ నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి రోజున ప్రారంభమైన ఉత్సవాలు గురువారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తులను గరుడ వాహనంపై ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు. ఆలయ అనువంశిక పురోహితులు వావిలాల వేణునాథ శర్మ, రామలింగయ్యశర్మ, ఫణికుమార్‌శర్మల నేతృత్వంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

బీజేపీ అధ్యక్షుడికి సన్మానం

నల్లగొండ రూరల్: నల్లగొండ మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా నియామకమైన దుప్పలపల్లి గ్రామానికి చెందిన బోగరి అనిల్‌కుమార్ గురువారం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మల్లేష్‌యాదవ్, రుక్నాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, నవీన్, వినోద్, శ్రీకాంత్, శివ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌కు కీర్తి పురస్కారం ప్రకటించడంపై హర్షం

రామగిరి(నల్లగొండ): ప్రముఖ కవి, గాయకుడు జిల్లా అటవీ శాఖ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ ఎన్.వి రఘువీర్ ప్రతాప్‌కు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం ప్రకటించడంపై పలు సాహితీ సంస్థ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్జీకళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, సజన సాహితీ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య సిలువేరు సాహితీ కళాపీఠం వ్యవస్థాపకుడు చిలువేరు లింగమూర్తి, విశ్వం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు దాసోజు శ్రీనివాస్, జ్ఞానేశ్వరాచారి రవికుమార్, సాహితి మేఖల బాధ్యుడు మద్దోజు సుధీర్ బాబు, ఉనికి సామాజిక సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు బండారు శంకర్ రఘువీర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా మార్కండేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

చండూరు : పట్టణంలోని మార్కండేశ్వర స్వామి ఆలయ 75వ వార్షికోత్సవాల్లో భాగంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి రావాలని కోరుతూ గురువారం ఆలయంలో చండూరు పట్టణ పద్మశాలి యువకులు పూజలు నిర్వహించారు. జూలూరు వెంకటేశ్వర్లు, ఏలె శ్రీనివాసులు, నందు, రాజేంద్రప్రసాద్, సంగెపు శ్రీను, భాస్కర్, వల్లకీర్తి వెంకటేశం, భూపతి, రాపోలు రవికుమార్, సంగెపు శ్రీకాంత్, సద్గురు, పద్మం పవన్, లక్ష్మణ్, రామకృష్ణ , భిక్షం, మల్లేష్, గజం ఉమేష్, వల్లకాటి వెంకటేశం పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న పద్మశాలి సంఘం నాయకులు